News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :336 | ఖమ్మం | ఆదివారం జనవరి 19, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# ₹3,500 కోట్లతో గ్లోబల్ డేటా సెంటర్

## డేటా సెంటర్ల క్యాపిటల్‌గా హైదరాబాద్: సీఎం

- ఏఐ ఆధారిత కేంద్రాన్ని నెలకొల్పేలా ఎస్టీటీ సంస్థ ఒప్పందం
- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అగ్రిమెంట్
- డేటా సెంటర్ల క్యాపిటల్‌గా హైదరాబాద్
- సత్ఫలితాలనిస్తున్న సీఎం సింగపూర్ టూర్

వివరాలు 2లో..




## అభివృద్ధికి కలిసి రండి

సింగపూర్‌లోని తెలంగాణవాసులతో సీఎం

02

## మానుకోట మున్సిపాలిటీ లో మాయాజాలం కథనం పై
# స్పందించిన అధికార యంత్రాంగం

- శానిటేషన్ కార్మికులను విచారణకు పిలిపించి న జిల్లా కలెక్టర్
- కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేసిన శానిటేషన్ ఇన్స్పెక్టర్
- ఉద్యోగం కోసం డబ్బులు ఇచ్చిన భాదితుడిని విచారణకు రాకుండా అడ్డుకున్న ఇన్స్పెక్టర్
- ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మరి బెదిరింపులు
- విచారణకు పిలిచిన కార్మికులను ఉదయమే పిలిపించి బెదిరింపులకు పాల్పడిన మున్సిపల్ కమిషనర్




## సీకే న్యూస్ ఎఫెక్ట్

మహబూబాబాద్ సీకే న్యూస్ :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మానుకోట మున్సిపాలిటీ లో మాయాజాలం అంటూ వచ్చిన కథనం పై జిల్లా కలెక్టర్ స్పందించారు. భాదితులు శానిటేషన్ కార్మికులను మరియు ఉద్యోగం కోసం డబ్బులు ఇచ్చిన భాదితుడిని విచారణ కు రావాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు . అయితే విచారణ కు కార్మికులు మాత్రమే హాజరు అయ్యారు, ఉద్యోగం కోసం డబ్బులు ఇచ్చిన బాధితుడు మాత్రం రాలేదు, ఎందుకు విచారణకు రాలేదు అని కలెక్టర్ పేసి నుంచి భాదితుడికి ఫోన్ చేస్తే ఎవరైతే ఉద్యోగం ఇప్పిస్తానని బాధితుడి దగ్గర డబ్బులు(లంచం) తీసుకున్న శానిటేషన్ ఇన్స్పెక్టర్ బాధితుడి ఫోన్ ఎత్తి స్పందించడం గమనార్హం. శానిటేషన్ ఇన్స్పెక్టర్ కలెక్టర్ పేసికి సమాధానం ఇస్తూ ఆయన ఎందుకు రావాలి మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా ఉంటే నాకు పంపించండి, చూసి నేను అతన్ని పంపించాలి అనుకుంటే పంపిస్తా లేదు అంటే లేదు అని భాదితుడిని ఇతని ఆధ్వర్యంలో పెట్టుకొని బాధితుడి ఫోన్ నుంచి మాట్లాడటం గమనార్హం. అయితే కలెక్టర్ విచారణకు ఆదేశించారు అనే విషయం తెలుసుకున్న శానిటేషన్ ఇన్స్పెక్టర్ బాధితుడి దగ్గర కు వెళ్లి, ని డబ్బులు నీకు ఇచ్చేస్తాను నువ్వు మాత్రం విచారణకు వెళ్ళొదని భాదితుడిని శానిటేషన్ ఇన్స్పెక్టర్ అదుపులో తీసుకున్నారు, ఎవరిని విచారణకు పిలిచారో వారిని ఉదయమే మున్సిపల్ కమీషనర్ పిలిపించుకొని మీరు కలెక్టర్ గారికి ఎం చెప్తారో చెప్పండి నేను ఎం చేయాలో నాకు తెలుసు అంటూ కార్మికులను బెదిరింపు చర్యలకు దిగారని కార్మికులు వాపోయారు ఏదీ ఏమైనను జరిగిన విచారణ లో కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి!

**మానుకోట మున్సిపాలిటీ లో ఫేక్ సర్టిఫికేట్ లతో ఉద్యోగాల భాగోతం మరో సంచికలో అతి త్వరలో మీ ముందుకు**

## రేషన్ కార్డుల జారీ అంశంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్న మంత్రి
- కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాకుంటే ఆందోళన వద్దన్న మంత్రి
- అర్హులైన వారు గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచన



రేషన్ కార్డుల జారీ అంశంపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని, రాష్ట్రంలోని అర్హులందరికీ కార్డులు ఇచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

వివరాలు 2లో..

# రేస్‌లోకి ఎందుకొచ్చారు?.. ఎందుకు వైదొలిగారు?

## ఫార్ములా-ఈ కేసులో ఏస్ నెక్స్ట్‌జెన్ డైరెక్టర్‌పై ఏసీబీ ప్రశ్నల వర్షం

## గతానుభవం లేకున్నా ఒప్పందం కుదుర్చుకోవడానికి కారణాలపై ఆరా



హైదరాబాద్: ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో అవినీతి నిరోధకశాఖ(ఏసీబీ) దర్యాప్తు ముమ్మరం చేసింది. ఏస్ నెక్స్ట్‌జెన్ డైరెక్టర్ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు శనివారం విచారించారు. తన న్యాయవాదితో కలిసి ఏసీబీ కార్యాలయానికి వచ్చిన అనిల్‌కుమార్‌ను దాదాపు మూడు గంటలపాటు

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై లోకేశ్ అసంతృప్తి.. సొంత నిధులతో మరమ్మతులు



- ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళి
- ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులూడిపోవడం, లైట్లు విరిగిపోవడం గుర్తించిన ఏపీ మంత్రి
- సొంత నిధులతో త్వరగా మరమ్మతులు ప్రారంభించాలని తన సిబ్బందికి ఆదేశం

వివరాలు 2లో..


## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల ప్రదానం



ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి

వివరాలు 2లో..

## నేడు దావోస్ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు...



- దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో 'బ్రాండ్ ఏపీ'కి ప్రమోషన్
- ప్రపంచ బిజినెస్ దిగ్గజాలతో సీఎం చంద్రబాబు సమావేశాలు
- కొత్త పాలసీలు, రాష్ట్ర అనుకూలతలు వివరించి పెట్టుబడిదారులకు ఆహ్వానం

వివరాలు 2లో..

బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు జనవరి 19) బయల్దేరి వెళుతున్నారు. ప్రపంచ బిజినెస్ దిగ్గజాలు

## చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన పవన్ కల్యాణ్...

- నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం
- పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పరిశీలన
- 35 మంది పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ

వివరాలు 2లో..

## నా జీవితం టీడీపీ, చంద్రబాబుకు అంకితం



- ఎన్టీఆర్ అంచెలంచెలుగా ఎదిగారన్న అచ్చెన్న
- ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దని కితాబు
- టీడీపీ తన ప్రాణం అని వ్యాఖ్య

సామాన్య కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్ అంచెలంచెలుగా ఎదిగారని అచ్చెన్నాయుడు అన్నారు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగారని చెప్పారు. టీడీపీని స్థాపించిన తొమ్మిది

వివరాలు 2లో..

# హైదరాబాద్‌లో రూ. 3,500 కోట్లతో గ్లోబల్ డేటా సెంటర్

తెలంగాణలో రూ. 3,500 కోట్లతో ఏఐ ఆధారిత గ్లోబల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో సింగపూర్ కు చెందిన ఎస్టీటీ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఇవాళ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ను పెట్టుబడుల స్వర్గధామం చేస్తామని అన్నారు. హైదరాబాద్ డేటా సెంటర్ల రాజధానిగా మారబోతోందని చెప్పారు. డేటా సెంటర్ సొల్యూషన్స్ లో పేరొం ది. ఎస్టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ముచ్చర్ల ప్రాంతంలోని మీ ర్జాఖాన్ పేటలో డేటా సెంటర్ అత్యాధునిక క్యాంపస్ స్థాపించేందుకు ఎంవోయూ చేసుకోవ డం శుభపరిణామ మన్నారు. రాబోయే డేటా సెంటర్ వంద మెగా వాట్ల వరకు లక్ష్య సాధన సామర్థ్యంతో అత్యాధు నిక సాంకేతికతను కలిగి ఉన్నదని అన్నారు. ఇది దేశంలోని అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటి గా నిలువబోతోందని చెప్పారు. "హైదరాబాద్ త్వరలో డేటా సెంటర్ల రాజధానిగా అవతరిస్తుం ది." అని అన్నారు. ఎస్టీటీ సీఈవో బ్రూనో లోపెజ్ మాట్లాడుతూ, డైనమిక్ రాష్ట్రంలో తమ ఉనికిని పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం తో కలిసి పనిచేయడం గర్వంగా ఉందని అన్నారు. ఏఐ నేతృత్వంలోని డిజిటల్ విస్తరణలో హైదరాబాద్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తాము భావిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ కంపెనీ హైదరాబా ద్‌లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కంపెనీ కార్యకలాపాలను విస్తరించ నుంది. ఈ కంపెనీ పదేండ్లలో మన దేశంలో ఒక గిగావాట్ సామర్థ్యానికి విస్తరించాలనే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణలో పెట్టుబడులు పెడుతోంది. దశాబ్దంలో ఈ కంపెనీ దాదాపు 3.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతుందని అంచనా.

## నేడు దావోస్ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు...

- మొదటి పేజి తరువాయి

వచ్చే ఈ సదస్సులో భాగస్వాములు అవ్వడం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సీఎం చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దేశానికి సంబంధించి పలు దిగ్గజ సంస్థలతో పాటు గూగుల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు కూడా ఇప్పటికే ఏపీలో పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాయి. ఇప్పటి వరకు రూ. 4 లక్షల కోట్ల కు పైగా పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటిలో కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే శంకుస్థాపనలు కూడా జరిగాయి. రానున్న రోజుల్లో అర్సెల్లార్ మిత్తల్ స్టీల్ పరిశ్రమ, బీపీసీఎల్ వంటి ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఉన్న మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ రాయితీలు, సమర్థవంతమైన నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించడం ద్వారా జాతీయ అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనను వేదికగా చేసుకోనున్నారు.

**రేపు రాత్రి ఢిల్లీ నుంచి జ్యూరిచ్ కు సీఎం బృందం**

ఆదివారం సాయంత్రం అమరావతి నుంచి దావోస్ ప్రర్యటనకు వెళ్లనున్నారు. సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బయలు దేరి ముందుగా ఢిల్లీ చేరుకుంటారు. డిల్లీ నుంచి బయల్దేరి తన బృందంతో జ్యూరిచ్ కు చేరుకుంటారు. ముందుగా జ్యూరిచ్ లో ఉన్న ఇండియన్ అంబాసిడర్ తో భేటీ అవుతారు.

అనంతరం హిల్టన్ హొటల్ లో 10 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతారు. తరువాత అక్కడి నుంచి హొటల్ హయట్ లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. 'మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పోరా' పేరుతో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులపై వారితో చర్చిస్తారు. ఏపీని ప్రమోట్ చేయడం, పెట్టుబడులకు వారిని ఆహ్వానించడంపై సమావేశంలో చర్చిస్తారు. అక్కడ నుంచి 4 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి దావోస్ చేరుకుంటారు. తొలి రోజు రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్ లో సీఎం పాల్గొంటారు. తరువాత అర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ తో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. తొలి రోజు సమావేశాలు ముగించుకుని హొటల్ కు చేరుకుంటారు.

రెండవ రోజు సీఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్, కోకాకోలా, వెల్ స్పన్, ఎల్ జి, కార్ల్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి సంస్థల సీఈవోలతో, చైర్మన్ లతో రెండో రోజు సమావేశం అవుతారు. యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తో సీఎం చంద్రబాబు సమావేశం అవుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఎనర్జీ ట్రాన్సిషన్: వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్' అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం 'ది నెక్ట్స్ వేవ్ పయనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమారో' అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. బ్లూమ్ బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఏపీ పాలసీల గురించి వివరిస్తారు.

మూడవ రోజు కూడా పలు వ్యాపార దిగ్గజాలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికిపైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనబోతున్నారు. నాలుగో రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి రానున్నారు. షెడ్యూల్ మీటింగ్స్ తో పాటు... నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సీఎం చంద్రబాబుతో పాటు పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఐటీ మంత్రి నారా లోకేశ్ తో పాటు ఇండస్ట్రీ శాఖ అధికారులు, ఈడీబీ అధికారులు కూడా దావోస్ వెళుతున్నారు.

నాలుగు రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్ధరణతో మళ్లీ రాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## రాజ్యసభకు చిరంజీవి!.. బీజీపే నుంచా?.. జనసేన నుంచా?

- మొదటి పేజి తరువాయి

ఏపీతో పాటు తెలంగాణలో పట్టున్న చిరంజీవికి చాన్స్ ఇవ్వడం ద్వారా రెండు రాష్ట్రాల్లో సత్తా చాటవచ్చిన భావిస్తున్నట్టు సమాచారం.

**రీ ఎంట్రీకి ఒప్పుకొంటారా..?**

ప్రజారాజ్యం పార్టీని పెట్టి ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయాల్లోకి వచ్చిన చిరంజీవి..ఆ తర్వాత ఆ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయనను రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేయడంతోపాటు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి పదవిని ఇచ్చింది. ఆ తర్వాత చిరంజీవి ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆయన సమ్మతించకపోవచ్చని సన్నిహితులు చెబుతున్నారు. అన్నయ్యకు గౌరవం దక్కేందుకు పవన్ కల్యాణ్ చొరవ చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం పవన్ కల్యాణ్.. చిరంజీవిని కన్విన్స్ చేస్తున్నారని సమాచారం. పవర్ స్టార్ ప్లాన్ సక్సెస్ అయితే చిరంజీవి రీ ఎంట్రీ ఇవ్వడం ఖాయమవుతుంది.

## చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజి తరువాయి

స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కల్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక, పవన్ కల్యాణ్ నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు.

ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కల్యాణ్ కు చూపారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని పవన్ కల్యాణ్ గారు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు. అంతేకాదు, ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను పవన్ కల్యాణ్ త్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు.

# రేస్‌లోకి ఎందుకొచ్చారు?.. ఎందుకు వైదొలిగారు?

- మొదటి పేజి తరువాయి

విచారించి.. వాంగ్మూలం నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ విశ్రాంత చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఇప్పటికే విచారించిన సంగతి తెలిసిందే. ఈ ముగ్గురి వాంగ్మూలాల ఆధారంగా అనిల్‌కుమార్‌ను విచారించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఫార్ములా–ఈ రేస్‌కు స్పాన్సర్‌గా ఉండేందుకు కారణాలపై ఆయనను ఏసీబీ అధికారులు ఆరా తీశారు. గతంలో ఎలాంటి అనుభవం లేకున్నా 2022లో రేస్ నిర్వహణ ఒప్పందంలోకి ఎందుకు రావాల్సి వచ్చిందని, ఇందుకోసం ఎవరైనా ప్రోత్సహించారా అని అడిగారు. రాష్ట్రంలో తమ వ్యాపారం స్థిరపరుచుకోవడంలో భాగంగా ప్రభుత్వంతో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు రావాల్సివచ్చిందని అనిల్‌కుమార్ చెప్పినట్లు సమాచారం.

9వ సీజన్ పూర్తికాగానే అర్ధాంతరంగా తప్పుకోవడానికి కారణమేంటని ప్రశ్నించగా.. ప్రభుత్వం నుంచి సరైన సహకారం లభించలేదని సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. 9వ సీజన్ నిర్వహణ ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన సొమ్ములో 30 శాతం మాత్రమే ఇచ్చారని, మిగిలింది చెల్లించకపోవడం వెనక ఉద్దేశమేంటని ఏసీబీ అధికారులు ప్రశ్నించగా.. ఆ సీజన్‌లో తమకు భారీగా నష్టాలు వచ్చాయని అనిల్‌కుమార్ చెప్పినట్లు సమాచారం. భారాసకు రూ.41 కోట్ల ఎలక్టోరల్ బాండ్లను గ్రీన్‌కో సంస్థ ఎందుకు సమకూర్చాల్సి వచ్చిందన్న అంశంపైనా దర్యాప్తు అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది. 'నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్లు అప్పటి ప్రభుత్వంలో ఎవరికైనా సమాచారమిచ్చారా? ఈ విషయంలో ఎవరితోనైనా సంప్రదింపులు జరిపారా? రేస్ నుంచి అర్ధాంతరంగా తప్పుకొన్న తర్వాత ఎఫ్ఈవో గాని.. ప్రభుత్వం గాని వివరణ అడిగిందా' అన్న అంశాలంపై ప్రశ్నలు వేసి వివరాలు రాబట్టినట్లు సమాచారం. అవసరమైతే మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని ఆయనకు తెలిపారు.

**మూడోసారికి హాజరు.. ఆలస్యంగా రాక**

ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఉల్లంఘనలకు సంబంధించిన కేసులో ముగ్గురు నిందితుల వాంగ్మూలాలు నమోదు చేసిన అనంతరం ఏస్ నెక్ట్స్‌జెన్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. తొలుత ఈ నెల 15నే రావాలని సూచించింది. అయితే గడువు కావాలని ఏస్ నెక్ట్స్‌జెన్ కోరడంతో 16న రావాలని చెప్పింది. అయినా మరింత గడువు కోరడంతో మూడో విడతగా శనివారం హాజరు కావాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో శనివారం ఉదయం నుంచే ఏసీబీ కార్యాలయం వద్ద పోలీసులను మోహరించారు. ఉదయం 10 గంటల సమయంలో ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రతినిధులు వస్తారని భావించినా.. దిల్లీ నుంచి రావాల్సిన విమానం ఆలస్యం కావడంతో సమయానికి రాలేకపోతున్నట్లు ఏసీబీ అధికారులకు అనిల్‌కుమార్ సమాచారం పంపించారు. మధ్యాహ్నం 2.40 గంటలకు తన న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణ అనంతరం 5.30 గంటల సమయంలో వెళ్లిపోయారు.

## హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై లోకేశ్ అసంతృప్తి.. సొంత నిధులతో మరమ్మతులు

హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా తన తాతకు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అక్కడకు వచ్చిన లోకేశ్ ఘాట్ పరిస్థితులు చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. సొంత నిధులతో మరమ్మతులు చేపట్టాలని తన సిబ్బందిని ఆదేశించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద గోడలు, పైకప్పు పెచ్చులూడిపోవడం, గార్డెన్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఈ ఘాట్ మరమ్మతుల కోసం అవసరమైన అనుమతులు తీసుకొని సాధ్యమైనంత తొందరగా పనులు ప్రారంభించాలని లోకేశ్ నిర్ణయించారు. సొంత నిధులతో ఈ పనులు చేయించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పనులను వెంటనే ప్రారంభించాలని తన సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలను ఎన్టీఆర్ ట్రస్ట్‌కు అప్పగించాలని తాము గతంలోనే తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు

## రేషన్ కార్డుల జారీ అంశంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లను నమోదు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి ఎవరికైనా కార్డులు రాకుంటే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డు ఇస్తామన్నారు.

## సీఎం కుర్చీ కాపాడుకునేందుకే రేవంత్ ఢిల్లీకి చక్కరు

- మొదటి పేజి తరువాయి

4 నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఎమ్ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలుపడుతున్నారు. ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్నరు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలి' అని ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు హరీశ్ .

## టాలీవుడ్‌కు గుడ్ న్యూస్..ఉగాది నుంచి గద్దర్ అవార్డుల ప్రదానం

- మొదటి పేజి తరువాయి

చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు భట్టి. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నామన్నారు డిప్యూటీ సీఎం. సెక్రటేరియెట్ లో అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు భట్టి. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిష్ట పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్ ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారన్నారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు డిప్యూటీ సీఎం.రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవ్వనున్నట్టు తెలిపారు డిప్యూటీ సీఎం.

## కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు.. సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన కోర్టు!

- మొదటి పేజి తరువాయి

యావత్ దేశాన్ని కలిచివేసిన కోల్‌కతా ట్రైనీ వైద్యురాలు హత్యాచార ఘటన కేసులో స్థానిక సీల్దా కోర్టు ఈరోజు తీర్పును వెల్లడించింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య కేసులో భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల కింద సీల్దాలోని అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు రాయ్‌ను దోషిగా తేల్చింది.ఇక విచారణ సమయంలో నిందితుడు తన నేరాన్ని మొదట ఒప్పుకున్నప్పటికీ, ఆ తర్వాత తనను ఇరికించారని పేర్కొన్న విషయం తెలిసిందే. కాగా, నిందితులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తోందన్న ఆరోపణల నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును విచారించింది. ఈ క్రమంలో ఈరోజు తీర్పు నేపథ్యంలో గట్టి భద్రత మధ్య రద్దీగా ఉండే కోర్టు గదికి నిందితుడు సంజయ్ రాయ్ ని తీసుకువచ్చారు. కాగా, కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ గతేడాది ఆగస్టు 9న దారుణ అత్యాచారం, హత్యకు గురైంది. ఈ దుశ్చర్యపై సీబీసీ దర్యాప్తు జరిపి అక్టోబర్ 7న ఛార్జిషీట్ వేసింది. విచారణ అనంతరం, నేడు దోషిగా తేల్చిన జడ్జి అనిర్బన్ దాస్ సోమవారం శిక్షను ఖరారు చేయనున్నారు. కాగా, నేడు తీర్పు వెలువరించిన వెంటనే మృతురాలి తండ్రి ఒక్కసారిగా కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయమూర్తిని ఉద్దేశించి వ్యాఖ్యానిస్తూ... న్యాయవ్యవస్థపై మేం పెట్టుకున్న నమ్మకాన్ని మీరు నిలబెట్టారంటూ తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు.

## నా జీవితం టీడీపీ, చంద్రబాబుకు అంకితం

- మొదటి పేజి తరువాయి

నెలల్లోనే అధికారంలోకి వచ్చారని... బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్థను తొలగించింది ఎన్టీఆర్ అని అచ్చెన్న తెలిపారు. మన దేశంలో సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ నోటి నుంచేనని చెప్పారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల ప్రకారం చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారని చెప్పారు. తన ప్రాణం తెలుగుదేశం పార్టీ అని... టీడీపీకి, చంద్రబాబుకి తన జీవితం అంకితమని అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు, అనిత, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత...!

● నలుగురు నిందితులను అరెస్టు చేసిన 1టౌన్ పోలీసులు..!



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18 :** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్ణమార్కెట్, ఆయిల్ మిల్లు సందు సమీపంలో హా అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నట్టు ప్రెస్ మీట్ లో వెల్లడించినపు ఏసిపి కాళిదాసు..! వివరాల్లోకి వెళ్తే సంఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం శా% పోలీస్ కమిషనర్ కార్యాలయానికి అందిన సమాచారం మేరకు విశాఖ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్ణమార్కెట్, ఆయిల్ మిల్లు సందు సమీపంలో వేంకటేశ్వరరావు.! పేరు మీద ఉన్న రేషన్ డిపో ను.. వన్ టౌన్ సి.ఐ, స్టేషన్, సిబ్బంది మరియు సివిల్ సప్లయ్ చెకింగ్ ఆఫీసర్ కలిసి రేషన్ డిపోను తనిఖీ చేయగా ఆ డిపోనందు సివిల్ సప్లయ్ వారి ఈపాస్ బుక్ ప్రకారం 44 బస్తాలు (620కేజీలు) ఉండాలి. కానీ 129 బస్తాలు (6450 కేజీలు) ఉన్నవి. అదే సమయంలో రేషన్ డిపో కు ఎదురుగా బొలెరో వాహనంలో 13 బస్తాలు పిడిఎస్ బియ్యం ఉన్నాయని వాటిని నలుగురు వ్యక్తులు అక్రమంగా తరలిస్తుండగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సి. ఐ వారి సిబ్బందితో ఆ నలుగురు వ్యక్తులను చుట్టి ముట్టి పట్టుకొని బొలెరో వాహనంను, 13 ప్లాస్టిక్ బస్తాల పిడిఎస్ బియ్యంను, నలుగురు వ్యక్తులును అదుపులోనికి తీసుకోని విచారించాగ సదురు బియ్యమును అక్రముగా తరలిస్తునట్లు తెలియపరిచినారని వారిని అరెస్ట్ చేయడమైనది అని తెలియజేశారు. మరియు వేంకటేశ్వరరావు..! పేరు మీద ఉన్న రేషన్ డిపో లో అదనంగా పిడిఎస్ బియ్యం ఉండడం వలన సివిల్ సప్లయ్ చెకింగ్ ఆఫీసర్ ఆ రేషన్ డిపోను సీజ్ చేయడం జరిగినది అని తెలియజేసారు. కొల్లి లోవరాజు, కర్రి దుర్గారావు, కిల్లి వెంకటరమణ, మునకాల తేజను అరెస్టు చేశారు. వెంకటేశ్వరరావు పేరు మీద ఉన్న రేషన్ డిపోసు సివిల్ సప్లై అధికారులు సీజ్ చేసి. 6ఏ కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా సి.పి శంకబ్రత బాగ్జీ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించారు. విశాఖపట్నం సిటీ ప్రజలకి మీ ఏరియాలో ఇటువంటి అవకతవకలు ఏమైనా జరిగిన వెంటనేహెు సి.పి ఫోన్ నెంబర్ అయిన 7995095799, లేక వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ అయిన 9440796019 కు తెలియపరచవలసిందిగా విశాఖ పోలీస్ తెలియజేసారు.

# ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం కూనవరం రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం , కోనేరు రాము , అడుసుమల్లి జగదీష్ రావు, చల్లగుళ్ళ నాగేశ్వరరావు, కొర్లపాటి రాము, దేసప్పా, భద్రాచలం సొసైటీ అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాసరావు, తాళ్లూరు చిట్టిబాబు, దాసయ్య, టి శ్రీనివాసరావు, రేపాక రాంబాబు, తాత సీత, గౌతమి అచ్యుతరావు, పోటు వెంకటేశ్వర్లు, కొడాలి వెంకటేశ్వర్లు, రాంబాబు, కొడాలి చంటి, కొండవీటి అశోక్ కుమార్, తుము శ్రీను, టిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పరిమి శ్రీనివాసరావు ఈ సందర్భంగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు చేసిన అనేక సంక్షేమ పథకాలు గిరిజన దళిత బిసి వర్గాలు మహిళలకు చేరువయ్యాయని అయినా ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని మండల వ్యవస్థ తీసుకొచ్చి సుధీర్ ప్రాంతాలు ప్రయాణించాల్సిన ప్రజల యొక్క కష్టాలు పోగొట్టి మండల వ్యవస్థ తీసుకొచ్చి వారికి అన్ని శాఖలు ఒక దగ్గరగా తీసుకొచ్చి ప్రజలకు సమస్య పరిష్కారానికి కృషి చేశారని వారు వారు ఆయన యొక్క సేవలను గుర్తు చేసుకున్నారు తెలుగుదేశం పార్టీ సభ్యుడు కూడా శ్రీనివాసన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏ ఆశయంతో అయితే పార్టీని ఎన్టీఆర్ స్థాపించారు ప్రజలకు కూడు గూడు గుడ్డ నినాదం తోటి సమీక్ష పథకాలను పేద ప్రజలందరికీ తీసుకొచ్చి మహిళలకు ఆస్తిలో సమానకు హక్కు అలాంటి ఎన్నో సంక్షేమ పదాలు ఇచ్చిన ఘనత ఒక ఎన్టిఆర్ ఉందని వ్యక్తం చేశారు. భద్రాచలం అభివృద్ధి బాటలో తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ అని ఆయన మాటలు తెలిపారు.

# నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి

● ముఖ్య అతిథిగా పాల్గొన్న గండి బాబ్జి మరియు వియ్యపు చిన్నా

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18 :** పరవాడ మండలం సంతబయలు వద్ద వియ్యపు చిన్నా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీర్ కాంస్య విగ్రహానికి ముఖ్య అతిథిగా అపాయిలఫెడ్ చైర్మన్ విశాఖ జిల్లా అధ్యక్షులు మరియు పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి ఎన్టీఆర్ కు పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. మరియు పేదలకు దుప్పట్లు, ఫ్రూట్స్ పంపిణీ లాంటి అనేక సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగింది. ఈ కార్యక్రమంలో మాదం శెట్టి నీలబాబు ( ఎక్స్ ఎంపీపీ జీవీఎంసీ కార్పొరేటర్ )శ్రీ మాసవరపు అప్పల నాయుడు ( ఎక్స్ ఎంపీపీ ), శ్రీ రౌతు శ్రీనివాస రావు (జీవీఎంసీ కార్పొరేటర్), కన్నూరు వెంకట రమణ (సర్పంచ్), చింత కాయల ముత్యాలు( రాష్ట్ర సర్పంచ్ లు ఉపాధ్యక్షులు,సర్పంచ్), కుంద్రపు రామ్ మూర్తి (ఎంపీటీసీ ), బొండా తాతారావు ( ఎక్స్ సర్పంచ్), బొండా సన్ని దేముడు (జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు)ఇందల కొండల రావు (మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి),అర్జిల్లి అప్పలరాజు (ఎంపీటీసీ )సురాడ బంగార్రాజు (ఎంపీటీసీ ), బొడ్డపల్లి అప్పారావు( ఎక్స్ సర్పంచ్), సాలపు మోహన్ ( మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్),పైలా రామ చంద్రరావు, పైలా చిన్న అక్కు నాయుడు (మండల తెలుగు యువత అధ్యక్షులు), గంట్ల పైడిరాజు ( ఎక్స్ ఎంపీటీసీ ),జనపాల రాము ( సీనియర్ టిడిపి నాయకులు), గణపర్తి ఈస్వర రావు (కోప్షన్ సభ్యులు),డి ఎం ఎల్ నాయుడు,మరిశా అప్పలరాజు(వైస్ సర్పంచ్), దాట్ల గణేశ్ రాజు , చింత కాయల రవి,గండి లక్ష్మి, యర్ర లావణ్య, గుద్దే శైలజ, వదిశల పైడిరాజు, గొర్లి శ్రీనివాస్, తేలు చలపతి రావు,కారుకొండ సన్యాసి రావు, మొల్లి బాలాజీ, మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, ప్రజలు అందరూ పాల్గొన్నారు.



# బీచ్ రోడ్ వద్ద మార్నింగ్ వాకర్స్ కోసం మెడికల్ క్యాంప్ మరియు సి పి ఆర్ శిక్షణ జెసిఐ వైజాగ్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18 :** సమాజ ఆరోగ్యం మరియు మేలుకోసం కట్టుబడి ఉన్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ జెసిఐ వైజాగ్, బీచ్ రోడ్ వద్ద మార్నింగ్ వాకర్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన మెడికల్ క్యాంప్ మరియు సి పి ఆర్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం మంచి ఆరోగ్యంపై అవగాహన పెంచడం మరియు ప్రాణాలను కాపాడే అనివార్య నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జెసిఐ వైజాగ్ అధ్యక్షురాలు డాక్టర్ చరిష్మ, డాక్టర్ అమృత తిలక్ మరియు డాక్టర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించే వ్యక్తులు, దారి వెంబడి వెళ్తున్నవారు ఈ క్యాంప్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. డాక్టర్ చరిష్మ స్వయంగా సి పి ఆర్ (కార్డియోపల్మనరీ రెసుసిటేషన్) శిక్షణ నిర్వహించారు. మానికిన్లపై సరైన పద్ధతులను ప్రదర్శించి, పాల్గొన్నవారికి అత్యవసర పరిస్థితుల్లో సి పి ఆర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆమె మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో సి పి ఆర్ అందించడం ప్రాణాలను కాపాడగలదు. ప్రతి ఒక్కరూ ఈ నైపుణ్యాన్ని నేర్చుకోవడం ఎంతో అవసరం అని తెలిపారు. అదనంగా, డాక్టర్ అమృత తిలక్ మరియు డాక్టర్ కుమార్ ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు సంప్రదింపులను అందించారు. ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రాథమిక వైద్య సమస్యలను పరిష్కరించడం గురించి వారు అమూల్యమైన సలహాలను అందించారు. ఈ కార్యక్రమం పాస్ట్ జోన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ బొట్టా, జోన్ ఆఫీసర్ కిరణ్ పొలిపల్లి, జెసి బ్రహ్మజీ (పూర్వ అధ్యక్షుడు), జెసి శ్రీకావ్య మరియు ఇతర సభ్యుల సాక్ష్యంతో మరియు మద్దతుతో విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం పాల్గొన్న వారిలో విశేష స్పందనను కలిగించింది. జెసిఐ వైజాగ్ నిర్వహించిన ఈ ఆరోగ్య కార్యక్రమంపై వారు తమ అభినందనలు వ్యక్తం చేశారు. జెసిఐ వైజాగ్ నిర్వహించే మరిన్ని ఆరోగ్య కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకోవడానికి, లేదా ఈ కార్యక్రమాలలో భాగస్వామ్యమవ్వాలనుకుంటే, 8074432562 నంబర్‌లో సంప్రదించండి.

# విశాఖ ఉక్కు కర్మాగారం కు కేంద్రం ప్యాకేజీ ప్రకటించిన నేపథ్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు సంబరాలు

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18 :** పత్రికా సమావేశం అనంతరం ప్రధాని మోడీ సిఎం చంద్రబాబు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రాలకు పాలాభిషేకం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానకి నివాళులు అర్పించిన జనసేన ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు జన సేన మీడియా మీట్ పాయింట్స్ ఎంఎల్ఏ వంశీ కృష్ణ శ్రీనివాస్ కామెంట్స్ స్టీల్ ప్లాంట్ కి కేంద్రం ప్రకటించిన ప్యాకేజ్ పై హర్షం వ్యక్తం చేస్తున్నాం జన సేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి తో స్టీల్ ప్లాంట్ కి ఊరట లభించింది కూటమి నేతల కృషి తో ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణ వైపు అడుగులు వేస్తుంది

స్టీల్ ప్లాంట్ కి కేంద్రం కోట్ల నిధులు ఇవ్వడానికి పవన్ కళ్యాణ్ ప్రధాన కారకులు అనేక సార్లు స్టీల్ ప్లాంట్ కోసం ప్రధాని తో పవన్ కళ్యాణ్ మాట్లాడారు

కేంద్రం సహకారంతో కూటమిప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంది పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కామెంట్స్ మోడీ విశాఖ పర్యటన తరువాత కొంతమంది చాలా ఎక్కువ మాట్లాడారు. సరైన సమయంలో ప్రధాని మోడీ సరైన నిర్ణయం తీసుకున్నారు. కొంతమంది చెబితేనే వినసొంపుగా ఉంటుంది.

విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కూడా సాధించి దేశంలోనే నెంబర్ వన్ ప్లాంట్ గా చెయ్యడానికి కూటమి ప్రభుత్వం ముందుకెళు _ంది. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ .ప్లాంట్ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాప్టివ్ మైన్స్ కూడా సాధించేలా ఎన్డీయే శ్రమిస్తుంది. విడిపోయిన రాష్ట్ర ములో అతి పెద్ద పరిశ్రమ విశాఖ ఉక్కును కాపాడుకోవాలని మోడీ ఈ ఆర్థిక ప్యాకేజి ఇచ్చారు. కార్మికులు విశేష కృషి చేశారు. వారందరికీ అభినందనలు.

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ శివ శంకర్, పి ఏ సి సభ్యులు తాతారావు మీడియా తో పలు అంశాలు ప్రస్తావించారు. అనంతరం పార్టీ శ్రేణులు భారత ప్రధాని నరేంద్ర మోడీ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలను పాలాభిషేకం చేశారు . అనంతరం భారీగా భానాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. చివరిగా ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ పటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ హెూదాల్లో వున్న పార్టీ నేతలు, ఇన్చార్జులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.




# అటవీ శాఖ మంత్రి కి ఘనస్వాగతం పలికిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**( సీ కే న్యూస్ ) చేగుంట :**దేవాదాయ ధర్మాదాయ మరియు అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ కి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. అక్బర్ పేట భూంపల్లి మండలానికి విచ్చేసిన దేవాదాయ ధర్మాదాయ మరియు అటవీశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ కి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ఈత పువ్వు, నూలు కండువా వేసి ఘన స్వాగతం పలికిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ కార్యక్రమంలో ఐలపురం కనకయ్య యాదవ్, ఏలూరి కమలాకర్, గుండా శంకర్, మంద చంద్రసాగర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, పూడూరి దయాకర్ రెడ్డి, పోతారం జనార్దన్ రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, లచ్చ పేట శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి నవీన్, వెంకట్ యాదవ్,ఏదూరి బాలరాజు, ఉద్యమారి సతీష్, పెద్ద ఎత్తు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కొడుకుకి ఉంగరం కూతురికి చెవి దిద్దులు భారతమ్మ పెద్దదినం కార్యక్రమం సందర్భంగా బంగారు వస్తువులు అందించిన వివేకానంద సంస్థ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18 :** స్వర్గీయ. వివేకానంద ఆశ్రమ వాసి భారతమ్మకు, శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు పెద్ద దిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువ నాయకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ భారతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతమ్మకు వచ్చిన ప్రతినెలా పెన్షన్ డబ్బులతో, సంస్థ వారు బంగారు వస్తువులను కొన్నారు . ఆ వస్తువులను సంస్థ అధ్యక్షులు అప్పారావు, శ్రీవాత్సవ్ భారతమ్మ పెద్ద కుమారుడు శ్రీనివాస్ కి బంగారు ఉంగరాన్ని, కూతురికి బంగారు చెవిదిద్దులను ఆమె జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం 300 మందికి అన్నదానం, వస్త్ర దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్వామి అప్పలకొండ, సత్తిబాబు, భానోజీ రావు, పైడిరాజు, మహిళా సభ్యులు మరియు భారతమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్ అండ్ టి చైర్మన్ వ్యాఖ్యలు ఉపశరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తాం.

- భూపాల్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,** ఎల్ అండ్ టి కంపెనీ చైర్మన్ సుబ్రమణ్యం వారానికి 90 గంటలు పని చేయాలని, ఆదివారం కూడా పని చేయాలని, ఇంట్లో కూర్చొని భార్య ముఖాం చూస్తూ కూర్చుంటారా అని చేసిన వ్యాఖ్యలు కార్మికవర్గం మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని, కార్మికవర్గ శక్తి ని పీల్చి పిప్పి చేసే కుట్ర ఈ వ్యాఖ్యల్లో ఉన్నదని,ఈ వ్యాఖ్యలు తక్షణమే ఉపసంహరించు కోవాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హెచ్చరించారు. భద్రాచలం లో చంద్రరావు భవన్ లో వైద్య ఆరోగ్య శాఖ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల, కార్మికుల జిల్లా విస్తృత సమావేశం రాష్ట్ర నాయకులు సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూపాల్ మాట్లాడుతూ కార్పొరేట్లు,పెద్ద పెద్ద పెట్టుబడిదారులు తమ లాభాల రేటు ని పెంచుకోవడానికి కార్మికులు, ఉద్యోగుల మూల్గులు పీల్చి పిప్పి చేయడానికి పని గంటలను పెంచాలని,తరచు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. గతం లో ఇన్ఫోసిస్ కంపెనీ చైర్మన్ నారాయణ మూర్తి కూడా వారానికి 70 గంటల పని ఉండాలని అన్నారన్నారు. కార్మికులను మనుష్యులుగా చూడటానికి కానీ,వారికంటూ ఒక కుటుంబం ఉంటుందని కానీ సోయ లేకుండా మాట్లాడుతున్నారన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను ఇటువంటి వారి కోసమే పట్టు కొచ్చినదని అన్నారు. ఎనిమిది గంటల పని దినం కోసం వీరోచితమైన పోరాటం జరిగి,ఆ పోరాటం లో పన్నెండు మంది కార్మికుల అమరత్వం తో ఎనిమిది గంటల పని దినం వచ్చినదని గుర్తు చేశారు.రాబోయే కాలం లో ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపు ఇచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, వేతనాలు నెల నెలా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురు చేస్తున్నారని అన్నారు. కడుపు కాలిన కార్మికులు పోరాటాలు చేస్తే,సమ్మె లోకి వెళ్తే బెదిరింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. బెదిరింపులకు పాల్పడే అధికారులు ఒక్క నెల వేతనం ఆగితే ఆగుతారా అని ప్రశ్నించారు.కార్మికుల వేతనం నుండి పిఎఫ్ వాటా కట్ అవుతున్నది కానీ వారి అక్కౌంట్స్లోకి యజమాని వాటా జమ కావడం లేదని కొన్ని చోట్ల కార్మికుల నుండే యజమాని వాటా కూడా జమ చేస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ లో ఔట్ సోర్సింగ్ రద్దు చేయాలని,కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్ మాట్లాడుతూ జిల్లా లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల బతుకులు అత్యంత దయనీయంగా ఉన్నాయని, కాంట్రాక్టర్లు, సుపరింటెండెంట్లు పెండింగ్ వేతనాలు అడిగితే బెదిరింపులకు పాల్పడుతూ, ఉద్యోగాలు వదిలి పొమ్మని చెబుతున్నారని అన్నారు.గత 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న కార్మికులను తొలగించే అధికారం ఎవరికీ ఉన్నదని ప్రశ్నించారు. కార్మికులకు నెల నెలా వేతనాలు ఇవ్వడం చేతకాని ప్రభుత్వం మాటలు మాత్రం బాగా చెబుతున్నాదని అన్నారు.శాశ్వత స్వభావంతో కూడుకున్న పనిలో పర్మినెంట్ వర్కర్లను నియమించాలని, లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలం లో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐటియు భద్రాచలం పట్టణ నాయకులు వై.వెంకటరామారావు, బండారు శరత్ బాబు, నకిరికంటి నాగరాజు,లక్ష్మణ్, యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సురేందర్,గంగా, సంతోష్, రవి, రమ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18 :** జన క్రాంతి ట్రస్ట్ సహకారంతో డాబా గార్డెన్స్ లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను శనివారం జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరంలో ఉన్నటువంటి యువత కంప్యూటర్ నైపుణ్యత పెంచుకోవలసిన ఆవశ్యకత ఉందని ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు నిర్వహణలో నడిచే శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందడం వల్ల నైపుణ్యతతో పాటుగా బయట పోటీ ప్రపంచానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానం పరిపూర్ణంగా అందుతుందని అందువలన నగరంలో ఉన్న యువత అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. 78వ వార్డ్ కార్పొరేటర్ బి గంగారావు మాట్లాడుతూ జన క్రాంతి ట్రస్ట్ మొత్తం పది లక్షల వ్యయంతో ఈ శిక్షణా తరగతులకి కావలసిన కంప్యూటర్స్ ని జన క్రాంతి ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ శివప్రసాద్ అందించారని అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వాహకులు ఎల్లాజీ మాట్లాడుతూ కంప్యూటర్ శిక్షణలో భాగంగా నేటి యువతరానికి అవసరమైనటువంటి ఫండమెంటల్స్ ఆఫ్ కంప్యూటర్స్, వెబ్ టెక్నాలజీ, ఐటి కోర్సులు, అకౌంటింగ్ మరియు మల్టీ మీడియా వంటి సోషల్ మీడియా సంబంధించినటువంటి కోర్సులు కూడా నగరంలోని నామమాత్రపు రుసుముతో రోజుకి నాలుగు షిఫ్ట్ లలో నిర్వహించడం జరుగుతుందని ప్రస్తుతం ఉదయం 10 గంటల నుంచి 12 గంటలకు ఒక బ్యాచ్ సాయంత్రం 5:30 నుంచి 7:30 వరకు మరో బ్యాచ్ కంప్యూటర్ నిపుణులచే శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందని మీడియాకు తెలియజేశారు. ఈ కంప్యూటర్ శిక్షణ నేర్చుకోవడానికి ఎటువంటి వయసు పరిమితి లేదని కంప్యూటర్ నేర్చుకోవాలని కుతుహలం ఉన్న ఎవరైనా ఈ కోర్సులు నేర్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం కార్యక్రమాలు నిర్వహణ బాధ్యులు జిఎస్ రాజేశ్వరరావు, దండు నాగేశ్వరరావు, కామేశ్వరరావు, ఎమ్మారెడ్డి రాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్' పైరసీ నిందితుడి అరెస్టు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18 :** ప్రముఖ సినీ నటుడు రామ్ చరణ్ ప్రధానపాత్రలో దర్శకుడు శంకర్ తెర కెక్కించిన 'గేమ్ ఛేంజర్ చిత్రం పైరసీ నింది తుడ్ని గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి సీఐ పార్థసారథి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 14న గేమ్ చేంజర్ సినిమాను విశాఖలోని గాజువాక హైస్కూ లురోడ్డుకు చెందిన లోకల్ టీవీ ఛానల్ నిర్వాహ కుడు అప్పలరాజు కాపీ రైట్ చట్టాన్ని ఉల్లం ఘించి పైరసీ ప్రింట్ను ప్రసారం చేయడం కల కలం రేపింది. దీంతో హైదరాబాద్లోని కాపీ రైట్ సేఫ్టీ సిస్టం ప్రొప్రైటర్ హెచ్చీ చలపతిరాజు నగరంలోని సైబర్ క్రైం, గాజువాక పోలీసులకు పైరసీదారుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ పార్థసారథి ఫిర్యాదు చేశారు. సీఐ పార్థసారథి సిబ్బందితో లోకల్ టీవీ ఛానల్ స్టూడియోను పరిశీలించి అక్కడున్న కంప్యూటర్, సీడీలను సీజ్ చేసి సిబ్బం దిని అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకుడు అప్పలరాజును కాపీరైట్, ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. గాజువాక పోలీ సులు దర్యాప్తు చేపట్టారు.

# కేజీబీవీ లో గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగాలు



**జనవరి 18 (సీ కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని, రెడ్డిపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చేగుంట పాఠశాలలో పీజీ సిఆర్టి ఇంగ్లీష్, సిఆర్టి ఇంగ్లీష్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గెస్ట్ టీచర్ గా బోధించుటకు అర్హతలు ఎం ఏ ఇంగ్లీష్, బి.ఎడ్ అర్హత కలిగిన వారు అప్లై చేసుకోగలరని స్పెషల్ ఆఫీసర్ పి శ్రీవాణి తెలిపారు. సంప్రదించవలసిన నెంబరు 7660931789.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ





**(సీ కే న్యూస్)చేగుంట** :మెదక్ జిల్లా చేగుంట, నర్సింగ్ మండలలో ఉన్న 80 మంది కళ్యాణ్ లక్ష్మీమీ ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా ఇంచార్జ్,దేవాదాయ, అడవి శాఖ, పర్యాటక మంత్రి వర్యులు శ్రీమతి శ్రీ కొండ సురేఖ,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులు చెక్కులు పంపిణీ చేశారు, అనంతరం స్టేజిపై ప్రోటోకాల్ వివాదం నేలుకుంది, వేదికపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వేదిక పైన కూర్చోడంతో ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు, అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇప్పటికైనా చిల్లర రాజకీయలు చేస్తే సహించేది లేదు నేను దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కోసం జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులతో నిధులు తెచ్చి అభివృద్ధి చేసుతున్న అని అన్నారు, ఇరు పార్టీల మధ్య తోపులాట, నినాదాలు, తో మారుమోగినాయి, చివరికి పోలీస్ లు జోక్యం చేసుకొని ఇరు వర్గాలను శాంతింప చేశారు

# నేడు మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో విజయవంతం చేయాలి.

- తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి18.** నేడు మానుకోటలో జరగబోయే తెలంగాణ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల నెరవేర్చాలని ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను
విస్మరించకుండా తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరిని గుర్తించాలని ఆయన కోరారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో డి జిఎం సివిల్ ఆర్ సతీష్ కి వినతిపత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,**
సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికుల రెండు వేల ఇరవై నాలుగు వరకు పిఎఫ్ వివరాలు అందజేయాల ని గైర్హాజరు కార్మికులకు విధిస్తున్న అమానవీయ పెనాల్టీ నిబంధన రద్దు చేయాలని, ప్రతి నెల 7వ తేదీ కల్లా వేతనాలు చెల్లించాలని కోరుతూ శనివారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో డీజీఎం సివిల్ ఆర్ సతీష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి అన్ని ఏరియాల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సి ఎం పి ఎఫ్ వివరాలు అందజేయడం లో ఇప్పటికే చాలా జాప్యం జరిగిందని ఈ విషయమై ఐ ఎఫ్ టి యు గా ఎప్పటికప్పుడు పిఎఫ్ అధికారుల దృష్టికి అలాగే సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకు వస్తున్నామని ఇనా ఇంకా సమస్య పరిష్కారం కాలేదన్నారు.. దయచేసి వెంటనే పిఎఫ్ వివరాలు అందజేయాలని కోరారు .అదే విధంగా కాంట్రాక్ట్ కార్మికుల కు కాంట్రాక్టర్ ద్వారా యాజమాన్యం విధిస్తున్న అమానవీయ గైర్హాజరు పెనాల్టీ రద్దు చేయాలని, ప్రతినెల ఏడవ తేదీ కల్లా కాంట్రాక్టర్లు కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, నల్లా రమేష్, యెజ్జు సంజీవ్, పెనుగొండ నాగార్జున, వరికిల్ల ముత్యాలరావు, సాధనపల్లి రవి, ఎం బన్నీ, వంగమల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిషిని భగీరథ ద్వారా వచ్చిన బోరును ఎస్సీ కాలనీలో ప్రెస్ చేయడం జరిగింది.

- మత్స్యగిరి గుట్ట ధర్మకర్త మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 18.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సుంకి శాల గ్రామంలో.
ఎస్సీ కాలనీలో నిరుపయోగంగా ఉన్న బోరును ప్రెస్ చేయించి, ఎస్సీ కాలనీ వాసులకు వాటర్ సదుపాయం ఏర్పాటు చేయిస్తున్న గ్రామ పెద్దలు
మిషిని భగీరథ హెల్పర్ కోమల స్వామి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపల్లి అశోకు కారోబార్ చెరుకు అంజయ్య పాల్గొనడం జరిగింది.

# 69 మంది మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ నియామకాలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,** భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో జిఎన్ఎం నర్సింగ్ కోర్స్ పూర్తి చేసిన 69 మంది విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్ ద్వారా 'ఒమెగా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ – హైదరాబాద్' లో 32 మందికి, కిమ్స్ హాస్పిటల్ సికింద్రాబాద్ నందు 17 మంది, 'భాస్కర మెడికల్ కాలేజ్ హాస్పిటల్ హైదరాబాద్'లో 20 మందిని ఎంపికై నేడు ఉద్యోగ నియామకాలు చేపట్టినారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్. కాంతారావు, చైర్మన్ డా.బి. సుబ్బరాజు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించినారు. నర్సింగ్ వృత్తి పవిత్రమైందని, విధి నిర్వహణ బాధ్యతతో చేపట్టాలని, స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకోవాలని విద్యార్థులకు సూచించినారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పోరేట్ హాస్పిటల్సో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యం వారికి మరియు ఓమెగా హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్, భాస్కర మెడికల్ కళాశాల %ఽ% హాస్పిటల్ వారి మేనేజ్మెంట్కు ధన్యవాదాలు తెలిపినారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,**తెలంగాణా రాష్ట్ర ప్రజల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.
శనివారం పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీలో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే ప్రక్రియను కొత్వాల పరిశీలించారు.
ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అధికారులు చేపట్టే ఇంటింటి సర్వే లో ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉపాధి హామీలి లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వంటి పథకాల పై అధికారులు సర్వే జరుపుతున్నారని, అధికారులకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకరించాలని కొత్వాల అన్నారు.
ఈ నెల 21 వ తేదీ నుండి ఆయా పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామా సభలు నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 26 వ తేదీ నుండి గుర్తించిన అర్హులైన ప్రజలకు, లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారన్నారు. సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు, సర్వే అధికారులకు సహకరించి తమ వంతు సహకారం అందించాలని కొత్వాల అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిన ఆరు గ్యారంటీల లో రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ గృహాలు మంజూరు వంటి పథకాలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు నిలవాలని కొత్వాల కోరారు.
ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జి వివేక్, మండల అభివృద్ధి అధికారి కే విజయభాస్కర్ రెడ్డి, ఏపిఎం ఎన్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, వెలుగు సీ సీ, జి పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటా చారి, గంధం నర్సింహారావు, పులి సత్యనారాయణ, రాపోలు ఆనంద్, దారా జాన్, ప్రేమ్ కుమార్, అజిత్, శ్రీనివాసరెడ్డి, వందరోజుల శ్రీను, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించిన కొత్వాల.


జగన్నాథపురం లో నెట్ సెంటర్ ప్రారంభించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,**పాల్వంచ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు.
బసవతారకం కాలనీ లో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో పాల్గొని, సర్వే ప్రక్రియను పరిశీలించారు, జగన్నాధపురం లో పెద్దమ్మతల్లి నెట్ సెంటర్ ను ప్రారంభించారు. కేశవపురం కాంగ్రెస్ నాయకులు గంధం సతీష్ ఇటీవల అనారోగ్యంతో ఉండగా, కొత్వాల ఆయన స్వగృహంలో పరామర్శించారు.
ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జి వివేక్, మండల అభివృద్ధి అధికారి కే విజయభాస్కర్ రెడ్డి, ఏపీ ఎంఎన్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కోండం పుల్లయ్య, దుర్గాల నర్సింహారావు, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, గంధం సతీష్, కాపర్తి వెంకటాచారి, శ్రీలత రెడ్డి, బ్రహ్మచారీ, పులి సత్యనారాయణ, కామచారి, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబానికి చేయూతగా రైతు బీమా...

బాధిత కుటుంబానికి రైతు బీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు జనవరి18 (సి కే న్యూస్)**రైతు భీమా రైతులకు కొండంత ధీమా అందిస్తోందని ఎమ్మెల్యే అన్నారు.పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామానికి చెందిన సువార్త మృతి చెందారు.రైతు బీమా పథకం కింద రూ.5 లక్షలు మంజూరయ్యాయి.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రూ.5 లక్షల బీమా చెక్కును సువార్తమ్మ కుమారుడు శ్యాంసుందర్ కు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...
దేశానికి అన్నం అందించే రైతు అకాల మరణం చెందితే రైతు కుటుంబానికి చేయూత గా ఉండటానికి దేశంలో ఎక్కడా అమలు లేని రైతు భీమా చెక్కును అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.రైతు భీమా స్కీం ఇండియాలోనే లేదు, రైతు అకాల మరణం చెందితే అది ఆక్సిడెంట్ ఐనా, అనారోగ్యం ఐనా, ఆత్మహత్య ఐనా వాళ్ల కుటుంబానికి 5 లక్షల చెక్కు ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతు కుటుంబ సభ్యులకి ఇస్తున్నామని, వాళ్ల కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,యుగంధర్ రెడ్డి,బీరం రాజశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగరాయి రాజేష్,శ్యాంసుందర్,మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ప్రజాసమస్యల పరిస్కారమే ప్రధాన ఎజెండా .

- కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శ%శీ%గా నిలుపుతా.
- విమానాశ్రయం, కార్పొరేషన్ కల సాకారం కాబోతోంది.
- క్రీడాభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నాం.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- రూ.45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,**కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపడమే ప్రధాన ఎజెండాగా చేసుకొని అనునిత్యం శ్రమిస్తున్నానని, అవధులు లేని అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించి కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘటించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డులో పరిధిలోని ప్రగతి మైదానంలో రూ.20 లక్షలు, అదే విధంగా రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఎంపవర్మెంట్ సెంటర్ అభివృద్ధి పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణాన్ని నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించానని తెలిపారు. ప్రజల అవసరాలు గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వివిధ పథకాల్లో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని, అభివృద్ధి విషయంలో రాజకీయాలని తావుండబోదని, సమస్యలు లేని ప్రతి వార్డు, ప్రతి పంచాయతిగా తెర్చిదిద్దే వరకు విశ్రమించబోనను స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి గురైన క్రీడారగం పై దృష్టి సారించానని, అందుబాటులో ఉన్న క్రీడామైదానాలను, ఓపెన్ జిమ్ముల ను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతోపాటు పంచాయతి కేంద్రాల్లో క్రీడాకారులకు కావాల్సిన ఏర్పాట్లు చేసి క్రీడలను, క్రీడాకారుల ని ప్రోత్సహిస్తానని తెలిపారు. సామాన్యులకు సైతం అందుబాటులో వుండే విధంగాని కొత్తగూడెంలో విమానాశ్రయం నిర్మాణం, హరిత హెూటల్, అభివృద్ధికి బాటలువేసే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తన కల అని వీటిని సాకారం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రసాద్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్పర్సన్ సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, శేషాంజన్ స్వామి, డీఈ రవీందర్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, విజయ్ కుమార్, రూక్మెందర్ బండారు, అంబుల వేణు, లక్ష్మణ్, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, నెరేళ్ల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, లింగేష్, జోసెఫ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 11 లక్షల గంజాయి పట్టివేత..


- ఇద్దరు వ్యక్తుల అరెస్ట్..
- కారు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,** ఒరిస్సా నుంచి ఉత్తరప్రదేశ్ బాండా జిల్లాకు కారులో అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి 31.06 కేజీల గంజాయిని శనివారం భద్రాచలం సమీపంలో ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు. ఇన్నోవా కార్లో భాండా జిల్లాకు చెందిన అంజనీ కుమార్ సంజీవ్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు కారులో గంజాయి తీసుకుంద్రు ఉన్నారని సమాచారం అందుకున్న ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు భద్రాచలం చెక్పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మధ్యప్రదేశ్ కు చెందినటువంటి కారణం నిలిపి తనిఖీలు చేయక అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు.
గంజాయితో పాటు మూడు లక్షల విలువ చేసే కారు రెండు సెల్ ఫోన్లు కలిపి మొత్తంగా రూ.11 లక్షల విలువ కలిగిన గంజాయి కార్లను స్వాధీనం చేసుకొని భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు.
గంజాయిని పట్టుకున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్ శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ ఎంఏ కరీం కానిస్టేబుల్ సుధీర్ వెంకటేశ్వర్లు హరీష్ విజయ్ ఆనంద్ హనుమంతు ఉపేందర్లు ఉన్నారు. గంజాయి ని పట్టుకున్న ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి, డిప్యూటీ కానీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, గణేష్ అభినందించారు.

# గోకుల రామంలో జరిగిన రాపత్తు సేవ కార్యక్రమంలో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ సర్పంచ్.

గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన రాపొత్తు సేవ నిమిత్తం గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ శనివారం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి పూజ కార్యక్రమాలు అనంతరం భరత నాట్యం కూచిపూడి వంటి సాంప్రదాయ నృత్యాలతో వచ్చిన భక్తులను అలరింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక గ్రామస్తులు మరియు భద్రాచలం నుంచి వచ్చిన రాముల వారి భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వేను వేగవంతం చేయాలి.



- అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలు లో భాగంగా చేపడుతున్న సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అధికారుల ను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వే పురోగతిపై జిల్లాలోని తాసిల్దార్లు ఎంపీడీవో లతో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. రైతు భరోసా పథకం అమల్లోకి భాగంగా జిల్లా లోని 354 రెవెన్యూ గ్రామాలలో భూ సర్వే నిర్వహించి ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. 354 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 194 రెవెన్యూ గ్రామాల సర్వే పూర్తి అయిందని మిగిలిన 160 రెవెన్యూ గ్రామాల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.
కొత్త రేషన్ కార్డు మంజూరు లో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా జిల్లాలో 29141 దరఖాస్తులు వచ్చాయని అదేవిధంగా రేషన్ కార్డులో కొత్త సభ్యులను జతపరచడాని కి గాను 10796 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశిత పట్టిక ద్వారా ప్రతిరోజు సాయంత్రం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన మరియు కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుని జాబితాలో పేరు రాని అర్హుల వివరాలను కూడా నిర్దేశిత పట్టికలో నమోదు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. లబ్ధిదారుల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

## సి సి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే మెగారెడ్డి ...



**శ్రీరంగాపురం మండలం జనవరి/ 18 (సి కె న్యూస్ )**
శ్రీరంగాపురం మండలం కంబాలాపురం గ్రామం లో సి సి రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే మెగారెడ్డి .ఈ కార్యక్రమం లో గ్రామ కన్వీనర్ మల్లేష్ యాదవ్, గ్రామ నాయకులు వెంకటయ్య రాముడు కొండయ్య,బాలరామ్, డాక్య,రాముడు, లక్షమయ్య, నరసింహ, భరత్,కృష్ణయ్య ఈర్ల రాజు, కురుమయ్య రాముడు ఆనంద్ మౌలాలి,శ్రీను మండలం నాయకులు శ్రీ హరి రాజు,బీరం. రాజశేఖర్ రెడ్డి, పెబ్బేరు మండలం నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,పెబ్బేరు యూత్ అధ్యక్షులు రాజేష్, %య%. ఆశన్న, మండలం నాయకులు, మండలం అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు తమ ప్రతిభతో జాతీయస్థాయికి ఎదగాలి

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి.
క్రీడాకారులను ప్రోత్సహిస్తే సత్ఫలితాలు.
జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు వన్నె తేవాలి.
కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివరావు అన్నారు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ, ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,**
గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ పట్టణ డిగ్రీ కళాశాల గ్రౌండ్లో నిర్వహించిన కోకో ,కబ్బాడి , ఆటలలో గెలుపు పొందిన విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు జట్లకు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ మాట్లాడుతూ కాలేజీకి ప్రహరీ గోడ ఇతర సమస్యలు ఎమ్మెల్యేగా దృష్టికి తీసుకువచ్చారు . జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జీతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తాసిల్దార్ వివేక్ లెక్చరర్స్ సిపిఐ జిల్లా కార్యదర్శి యస్ కె సాబీర్ పాషా రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు సీపీఐ మండల కార్యదర్శి




వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు మన్నెం వెంకటేశ్వరరావు, విజయ్, ముత్యాల కిరణ్ కుమార్,. గిరి, యాకయ్య, ఆదినారాయణ , రామ్ చందర్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సర్వే పూర్తి చెయ్యాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,** రాష్ట్ర ప్రభుత్వం అందించిన నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను రేపు సాయంత్రం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , జెడ్పి సీఈవో, ఆర్డీవోలు, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు తో జిల్లా అధికారులు కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల లబ్ధిదారుల సర్వే ప్రక్రియను ఆదివారం సాయంత్రం లోగా పూర్తిచేసుకుని గ్రామ సభల నిర్వహణకు సిద్ధమవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులు కింద మహిళలను నమోదు చేయాలని, కుటుంబంలో మహిళల యొక్క బ్యాంక్ అకౌంట్ ను నమోదు చేయాలని సూచించారు. రేషన్ కార్డ్ లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదుకు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు అన్నిటిని పరిశీలించి వాటిని కూడా గ్రామసభల్లో పొందుపరచాలని సూచించారు. అదేవిధంగా జాబితాలో లేనటువంటి అర్హులను గుర్తించి వారి యొక్క దరఖాస్తులను కూడా స్వీకరించి నిర్దేశిత ఫారంలో పొందుపరచాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక ను తప్పకుండా పూర్తి చేయాలని, పేదలలో నిరుపేదలకు మాత్రమే లబ్ధి చేకూరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపిక చేపట్టాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే లో ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్ గా మారనుంది

- జనవరి26 నుంచి మరో నాలుగు పథకాలను అమలు...
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు జనవరి18 (సి కే న్యూస్)**మరి కొద్దిరోజుల్లో పెబ్బేరు మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్ గా మారనుందని,దానికి సంబంధించి త్వరలోనే ప్రభుత్వం జీవోను విడుదల చేయనుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.శనివారం ఆయన శ్రీరంగాపూర్,పెబ్బేరు మండలాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో రూ.70 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.18 లక్షల వ్యయంతో పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కంబాళాపూర్, షేరుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.శ్రీరంగాపూర్ మండలకేంద్రం నుంచి రంగవరం నుంచి ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు,కేజీబీవీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు.అనంతరం పెబ్బేరు మున్సిపాలిటీలో ఇటీవల ప్రారంభమైన రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు.పట్టణంలోని 1వ వార్డులో ఆర్వో ప్లాంటును ప్రారంభించారు.అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పీహెచ్సీ ముందు కొత్తగా నిర్మించిన షాపింగు కాంప్లెక్స్ ను, సెంట్రల్ లైటింగ్ సిస్టం, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను,సుభాష్ చౌక్ నుండి పీజేపీ కెనాల్ వరకు రోడ్డు,డివైబర్ల నిర్మాణ పనులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని చెప్పారు.త్వరలోనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా తులం బంగారం, మహిళలకు రూ.2500 భృతి,రూ.4000 పెన్షన్ అమలు చేస్తామని చెప్పారు.అదేవిధంగా త్వరలో తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుందని, వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్, పెబ్బేరు పట్టణంలోని పీహెచ్సీ స్థానంలో 30 బెడ్ హాస్పిటల్ నిర్మాణానికి ఈ నెల 23న హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి,కౌన్సిలర్లు అక్కమ్మ,పార్వతి,సుమతి, పద్మ,ఎల్లస్వామి,చిన్నఎల్లా రెడ్డి, పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ నేతలు రాములు యాదవ్,శ్రీహరి రాజు,నరేందర్ రెడ్డి,పార్వతమ్మ,వెంకటయ్య, బీరం రాజశేఖర్ రెడ్డి,వాసుదేవారెడ్డి,దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్,దిలిప్ కుమార్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు మిస్సింగ్ కేసులును ఛేదించిన విశాఖ నగర పోలీసులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18 :** విశాఖ నగరంలో దువ్వాడ పోలీస్ స్టేషన్, పెందుర్తి పోలీస్ స్టేషన్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన మూడు వేర్వేరు మిస్సింగ్ కేసులలో వారి ఆచూకీ కనుగొని, వారి ముగ్గురిని ఈ రోజు వారి కుటుంబ సభ్యులుకు సురక్షితంగా అప్పగించడమైనది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ దువ్వాడ, పెందుర్తి మరియు ఫోర్త్ టౌన్ పోలీసులను అభినందించారు.

## పేదలకి కష్టమని తెలియగానే హుటా హుటిగా ఘటన స్థలానికి చేరుకున్న కేంద్రమంత్రి ఈటల రాజేందర్



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాపుర మండలం జోహార్ నగర్ అరుంధతి నగర్ కాలనీలో ఇళ్లకు కూలగొట్టి, మార్కింగ్ పెట్టారని బాధితులు ఉదయం షామీర్ పేట్ నివాసానికి వచ్చి చెప్పిన వెంటనే కాలనీకి వెళ్ళి పరిశీలించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.దేశంలో వివిధ ప్రాంతాల నుంచి పొట్ట చేత పట్టుకుని, కన్నవారిని వదిలిపెట్టి బతుకు తెరువు కోసం వచ్చి నివసించే ప్రాంతం జవహర్ నగర్, బాలాజీ నగర్ నిత్యం కూలిచేసి బతుకుతూ 5వేలకో, పదివేలు జమచేసుకుని జీవో నెంబర్ 58, 59 కింద భూములు కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు. హుడా అధికారులు వచ్చి మా బౌండరీలో వచ్చాయని బెదిరిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు హద్దే లేకుండా పోయింది.ఈ ప్రాంతం కీసర, కాప్రా మండలాల కిందకు వస్తుంది. పాత ఇల్లు కూల్చి కొత్తది కట్టుకుందామన్న, ఖాళీ జాగాలో ఇల్లు కట్టుకోవాలన్న 50 వేల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇక్కడున్న బ్రోకర్లకు ఇస్తే తప్ప కట్టుకొనివ్వడం లేదు, ఒకవేళ ఆ డబ్బులు ఇవ్వకపోతే వారి ఇల్లు కూలగొట్టే పద్ధతి ఉంది. హుడా వాళ్ళు వచ్చి ఈ ప్రాంతం మాదే అని మార్కింగ్ చేసి వెళ్తున్నారు, రెవెన్యూ వారు సోమవారం వచ్చి ఒక 100ఇళ్లయిన.కూలగోడతమని.బెదిరిస్తున్నారంట. వాళ్ళు మూరు?లు, దుర్మార్గులు, పేదల రక్తం తాగుతున్నారు. ప్రభుత్వం ఏం చేస్తుంది, ఎందుకు ఉంది.కలెక్టర్ గారితో వంద సార్లు మాట్లాడాను. ఈ బాలాజీ నగర్ నేను పుట్టక ముందు నుంచి ఉంది. ఇక్కడికి వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించమని చెప్పడం జరిగింది. అయినవారు నిమ్మకు నీరెత్తనట్టుగా, ప్రజలు బతుకులు మనకు పట్టనట్టుగా ఉన్నారు.ఈ విషయం గురించి రెవెన్యూ మంత్రి గారితో కూడా చర్చించే ప్రయత్నం చేస్తా. ప్రభుత్వం పిచ్చి పని చేస్తే, పేదల జోలికి వచ్చి ఇల్లు కూలగోడితే బి కేర్ఫుల్ అని హెచ్చరిస్తున్నాను.

సోమవారం వచ్చి ఇల్లు కూలగొడతా అంటే మీ సంగతేందో చెప్పటానికి నేను ఇక్కడే ఉంటా. అన్నారు

## మ్యూజియంనీ సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 18,**

మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకులకు రాత్రిపూట విద్యుత్ కాంతులతో వెదజల్లేలా ముఖ్యంగా పర్యాటకులు సెల్ఫీలు దిగే చోట తప్పని సరిగా ఫోకస్ లైట్లు అమర్చాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శనివారం రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శించి మ్యూజియం లోని పాతకాలపు గృహాలు మరియు ప్రాంగణము చుట్టు సెల్ఫీ పాయింటు క్రీడా స్థలాలలో ఏర్పాటుచేసిన విద్యుత్ లైట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటకులు మ్యూజియం సందర్శించినప్పుడు తప్పనిసరిగా సెల్ఫీలు దిగడానికి పాతకాలపు వస్తువులు చూడడానికి కుతూహల పడతారని దానికి తగ్గట్లు విద్యుత్ దీప అలంకరణ ఉండాలని అన్నారు. మ్యూజియం చుట్టూ మల్టీ కలర్ లైట్లు ఏర్పాటు చేయాలని, అలాగే పిల్లలకు మైండ్ సెట్ కి సంబంధించిన క్రీడల పరికరాలు అమర్చాలని, స్వాగత ద్వారా పక్కన ఉన్న ఖాళీ స్థలంలో పర్యాటకులు తీసుకొని వచ్చే వాహనాలను పార్కింగ్ ప్లేస్ గా తయారు చేయాలని, దేవస్థానం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో అందంగా డిజైన్ చేసి ట్రైబల్ మ్యూజియం బోర్డు రాయించాలని మరియు మ్యూజియం లోపల ఖాళీగా ఉన్న ప్రదేశం లో కల్చరల్ ప్రోగ్రామ్స్ సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున అక్కడ కూడా మల్టీ కలర్ లైట్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ దీప అలంకరణ ఏర్పాట్ల విషయంలో అశ్రద్ధ చేయవద్దని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ సీ ఎమ్ ఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, డి ఈ హరీష్, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం నిర్వాహకుడు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీ ఏర్పాటు పై జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ హర్షం



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను విడదీసి ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం పై జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచి పరిణామం చోటు చేసుకుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మున్సిపాలిటీ ఉండి ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే లేదన్నారు. దాన్ని గుర్తించిన మంత్రి పొంగులేటి తీసుకున్న నిర్ణయంపై మున్సిపాలిటీలోని గ్రామాల ప్రజల సైతం ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీ నుంచి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి జోడెద్దుల గుర్రంలా పరిగెడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం త్వరితగతిన మున్సిపాలిటీ ఏర్పాటు చేసి కార్యాలయాన్ని నిర్మించాల్సిందిగా అధికారులను కోరారు. ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు.

## స్టూడెంట్ కౌన్సిలర్ అవుట్సోర్సింగ్ పోస్టుల కొరకు దరఖాస్తులు ఆహ్వానం.

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18:** ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నడపబడుతున్న తెలంగాణ ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాల్లో పనిచేయుటకు అర్హులైన తెలంగాణ రాష్ట్రం నుండి మాత్రమే తాత్కాలికంగా స్టూడెంట్ కౌన్సిలర్ అవుట్సోర్సింగ్ పోస్టుల కొరకు దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థుల విద్యార్హతలు పి జి లో ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి సైకాలజీ లేదా క్లినికల్ సైకాలజీలో విద్యార్హత లో పొందిన మార్కుల ఆధారంగా మరియు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడునని అన్నారు. అభ్యర్థులు ఈనెల 20 నుండి 23 వ తేదీలోగా తమ దరఖాస్తులను ప్రాంతీయ సమన్వయ అధికారి వారి కార్యాలయము ఐటిడిఏ భద్రాచలం నందు స్వయంగా సమర్పించాలని, దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అభ్యర్థుల విద్యార్హతల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన మరియు ఇంటర్వ్యూ ద్వారా ఖాళీ పోస్టుల వారీగా ఎంపిక చేయబడతాయని, వివరాల కోసం ప్రాంతీయ సమన్వయ అధికారి వారి కార్యాలయం భద్రాచలం చరవాణి నెంబర్ 9704178525 ద్వారా తెలుసుకోవాలని ఆయన అన్నారు. అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనా ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలని, బయోడేటా ఫారం ద్వారా సమర్పించ కూడదని, అభ్యర్థులు అసంపూర్తిగా లేదా తప్పుడు సమాచారంతో నింపిన దరఖాస్తులు తిరస్కరించ బడతాయని, అభ్యర్థులు ఏ విధమైన అనుకూల మార్గాలను అనుసరించిన లేదా నియమాలను పాటించకపోతే ఆ దరఖాస్తులను తక్షణమే తిరస్కరించ బడతాయని, పీవో ఐ టి డి ఏ భద్రాచలం ప్రామాణిక అధికారి అవసరమైనప్పుడు ఖాళీలను పెంచడం లేదా తగ్గించడం మరియు నోటిఫికేషన్ ను ఎప్పుడైనా రద్దు చేసే అధికారం కలిగి ఉంటారని ఆయన అన్నారు. మొత్తం నాలుగు పోస్టులు కలవని, ఎంపిక కాబడిన అభ్యర్థులు చర్ల, దుమ్ముగూడెం, టేకులపల్లి, సింగరేణి ఏకలవ్య మోడల్ గిరిజన విద్యాలయాల్లో పనిచేయవలసి ఉంటుందని అన్నారు.

గతంలో స్టూడెంట్ కౌన్సిలర్ ఔట్సోర్సింగ్ నిర్వహించిన ఇంటర్వ్యూలు కొన్ని అనివార్య కారణాలవల్ల రద్దు చేయడం జరిగినదని, ఈ విషయాన్ని దరఖాస్తు చేసిన అభ్యర్థులు గమనించ గలరని ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్ ఆర్ సి ఓ నాగార్జున రావు తెలిపారు.



# ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడండి జనజీవన స్రవంతిలో కలవండి.

- అరణ్యవాసం వీడండి.. పునరావాసం పొందండి
- మీ సంక్షేమం మా భాద్యత జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,**
చత్తీస్గడ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఎర్రపల్లి ఆర్ పి సి కి చెందిన 22 మంది మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు. లొంగిపోయిన మావోయిస్టుల కుటుంబాలతో మరియు అజ్ఞాతంలో ఉన్న వారి కుటుంబాలతో చర్ల పోలీస్ స్టేషన్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసిన జిల్లా పోలీసులు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు గత సంవత్సర కాలం నుండి లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల కుటుంబాలు మరియు జిల్లా నుండి అజ్ఞాతంలో ఉన్న వారి కుటుంబాలతో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే చత్తీస్గడ్ రాష్ట్రం, సుక్మా జిల్లా ఎర్రపల్లి ఆర్ పి సి కి చెందిన 22 మంది మావోయిస్టు పార్టీ మిలీషియా సభ్యులు శనివారం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ 22 మంది మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్ , భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు. గత సంవత్సర కాలంలో లొంగిపోయిన 36 మంది మావోయిస్టు పార్టీ సభ్యుల కుటుంబాల కు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేసారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన వారికి అందిస్తున్న ప్రతి ఫలాలను వెంటనే వారికి అందేలా పోలీస్ శాఖ బాధ్యత తీసుకొని పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరంలో జిల్లా నుండి మావోయిస్టు పార్టీలో వివిధ కేడర్ల లో అజ్ఞాత జీవనాన్ని గడిపి జిల్లా పోలీసులు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై 36 మంది సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలియజేసారు. ఇంకా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్న వారు కూడా లొంగిపోయి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ విద్య, వైద్యం,రవాణా సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తూ అక్కడ చదువుకునే యువత ఉద్యోగాలు సాధించే విధంగా మరియు వారికి అవసరమైన సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు విషయంలో జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అట్టి సమస్యను అతి త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందే విధంగా చేస్తామని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎవ్వరూ సహాయ సహకారాలు అందించ వద్దని కోరారు. అనంతరం ఈ కార్యక్రమం లో పాల్గొన్న లొంగిపోయిన సభ్యులు మరియు వారి కుటుంబాలకు ఏర్పాటు చేసిన సహాపంక్తి విందులో పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల సీఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్,ఎస్సై నర్సిరెడ్డి మరియు పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# గిరిజన విద్యార్థులకు చదువుతోపాటు వారికి కావలసిన సౌకర్యాలు కల్పించాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,**
ఇంటిని మరిపించే విధంగా గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడానికి పిల్లలకు విశాలంగా ఉండే విధంగా డార్మెటరీ, డైనింగ్ హాల్ ప్రత్యేక డిజైనింగ్ ద్వారా నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శనివారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర మరియు బాలికల ఆశ్రమ పాఠశాలలు మరియు గ్రంథాలయ మును ఆయన సందర్శించి, ప్రత్యేక డిజైనింగ్ ద్వారా నిర్మాణం చేపట్టే డైనింగ్ హాల్, డార్మెటరీ గ్రంథాలయంలో పాఠకులు కూర్చొని చదివే విధంగా రూమ్ ల నిర్మాణం కొరకు ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా డార్మెటరీ మరియు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టడానికి ప్రత్యేకంగా హైదరాబాదు నుండి డిజైనింగ్ చేయడానికి డిజైనర్లను తీసుకురావడం జరిగిందని, వారి సమక్షంలో డైనింగ్ హాల్, డార్మెటరీ, గ్రంథాలయంలో పాఠకులు చదవడాని కి కూర్చునే హాలు కొరకు ఎంతవరకు స్థలం కావాలో పరిశీలించి పాఠకులకు, పిల్లలకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా కూర్చొని భోజనాలు చేసే విధంగా మరియు రాత్రిపూట ప్రశాంతమైన వాతావరణం లో పడుకునే విధంగా డార్మెటరీ డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టాలని, ఈ కొత్త తరహా డైనింగ్ హాల్ డార్మెటరీ పిల్లలకి అనుగుణంగా ఉంటే అన్ని పాఠశాలల్లో ఇదే తరహా డైనింగ్ హాల్ డార్మెట్రీలు నిర్మాణం చేపడతామని అన్నారు. అలాగే భద్రాచలంలోని గ్రంథాలయంలో కూడా పాఠకులు విశాలంగా కూర్చొని చదువుకునేలా హాలు కూడా నిర్మాణం చేపడతామని అన్నారు. అనంతరం కెసిఆర్ కాలనీలోని గ్రామపంచాయతీ ద్వారా నడపబడుతున్న నర్సరీని సందర్శించి ప్రజలకు అవసరమయ్యే మొక్కలు పెంచాలని, వివిధ రకాల పండ్ల మొక్కలు, మునగ చెట్లు, వెదురు మొక్కలు పెంపకం చేపట్టాలని నర్సరీ నిర్వాహకులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏటీడీవో అశోక్ కుమార్, డి ఈ హరీష్, టీఎస్ శ్రీనివాస్, జిపిఈఓ శీనివాస్, ఏపీఎం అపర్ణ, హెచ్ఎంలు వెంకటేశ్వర చారి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు ఎప్పటికప్పుడు తమ భద్రతా ఏర్పాట్లను సమీక్షించుకొని మెరుగుపరుచుకోవాలి

- సీసీటీవీ కెమెరాల ద్వారా ఇతర ఆధునిక టెక్నాలజీ తోడుతో బ్యాంకు దోపిడీలు, దొంగతనాల వంటి నేరాలను నివారించవచ్చు.
- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** :రాయపర్తి, బీదర్ మరియు మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ముందస్తు నేరనివారణ చర్యలలో భాగంగా బ్యాంకులకు తగిన విధంగా భద్రత కల్పించడానికి మరియు బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టడానికి బ్యాంకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతాపరమైన ఏర్పాట్ల గురించి ఈరోజు నేరేడ్మెట్ లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సిపి శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు రాచకొండ పరిధిలోని అన్ని రకాల బ్యాంకుల ప్రధాన అధికారులు మరియు ఇతర సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ. బ్యాంకింగ్ రంగం అనేది సొసైటీ మనుగడకు మరియు పలు రకాల వ్యాపార వాణిజ్య కార్యకలాపాల గమనానికి మూలస్తంభం వంటిదని పేర్కొన్నారు. ప్రజలు తమ కష్టార్జితాన్ని ఎంతో నమ్మకంతో బ్యాంకులో దాచుకుంటారని మరియు వ్యాపార వాణిజ్య కార్యకలాపాల ద్వారా తమ ఎదుగుదల కోసం బ్యాంకులపైనే,ఆధారపడతారని తెలిపారు. అటువంటి బ్యాంకులకు తమ వంతు బాధ్యతగా తగిన రక్షణ కల్పించడానికి పోలీసుశాఖ చేస్తున్న దైనందిన పెట్రోలింగ్ గస్తీ విధులలో భాగంగా బ్యాంకుల పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరుగుతోందని పేర్కొన్నారు.అయితే రాయపర్తి, బీదర్ మరియు మంగళూరులో ఇటీవల జరిగిన బ్యాంక్ దోపిడీ సంఘటనలు బ్యాంకుల భద్రత యొక్క బలహీనతలను బయటపెట్టాయని, పోలీసు శాఖ ఎన్ని భద్రతాపరమైన చర్యలు చేపడుతున్నప్పటికీ, తమవంతుగా గస్తీ విధులు నిర్వహిస్తున్నప్పటికీ బ్యాంకులు పాటిస్తున్న పాతకాలపులోపభూయిష్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు మరియు అజాగ్రత్త చర్యల మూలంగా కొన్ని బ్యాంకు దోపిడీల వంటి నేరాలు పునరావృతంఅవుతున్నాయని కమిషనర్ తెలిపారు. ఇటీవలి ఘటనల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని 489 బ్యాంకులను తమ అధికారులు సందర్శించి భద్రతా చర్యలను సమీక్షించినట్టు పేర్కొన్నారు. నాణ్యత లేని బ్యాంకు భవనాలు, బలహీనమైన భద్రతా ఏర్పాట్లు మరియు లాకింగ్ వ్యవస్థ, సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా లేకపోవడం లేదా అసలు నియమించుకోకపోవడం, పాత కాలం నాటి అలారం వ్యవస్థ, సీసీటీవీలు లేకపోవడం, డేటా ఫుటేజ్ సింగిల్ బ్యాకప్ మాత్రమే ఉండడం వంటి లోపాలు కలిగిన బ్యాంకులను గుర్తించి, తీసుకోవలసిన చర్యలను కమిషనర్ బ్యాంకుల ప్రతినిధుల దృష్టికి తెచ్చారు.

ఈ సందర్భంగా కమిషనర్ గారు బ్యాంకుల ప్రతినిధులకు భద్రతా పరమైన మౌలిక సదుపాయాల గురించి పలు విలువైన సూచనలు చేశారు. బ్యాంకు ప్రాంగణంలో అవసరమైన అన్నిచోట్ల సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవాలని, దొంగతనాల వంటి నేరాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడటమే కాక బ్యాంకు దోపిడీల వంటి తీవ్రమైన నేరాల పరిశోధనలో సీసీటీవీ ఫుటేజ్ అతి ముఖ్యమైన సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. బ్యాంకు ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లు, క్యాష్ కౌంటర్లు మరియు స్ట్రాంగ్ రూమ్‌లతో సహా అన్ని ముఖ్యమైన ప్రాంతాలను కవర్ చేసేలా 24/7 పనిచేసే సీసీటీవీ కెమెరాలు అమర్చాలని, ఫుటేజ్ క్లౌడ్ నిల్వ (ప్రత్యామ్నాయ నిల్వ) ఉండేలా చూసుకోవాలని మరియు బ్యాటరీతో పనిచేసే స్టోరేజ్ కలిగిన రహస్య కెమెరాలను అమర్చాలని సూచించారు. తెలంగాణ ప్రజా భద్రతా చట్టంలో నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ట్రెజరీ యొక్క సాంకేతిక భద్రత %=దీ×% సూచించిన కనీస ప్రమాణాల కంటే తక్కువగా ఉండకూడదని పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు నిరోధించడానికి కిటికీలకు గ్రిల్స్ ఉండాలని, వాహన దాడులను నిరోధించడానికి కంచెలు, గేట్లు, బొల్లార్డ్లు మరియు వాహన బారికేడ్ల వంటివి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనధికారిక యాక్సెస్ నిరోధించడానికి ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, నూతన భద్రతాపరమైన పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. తమ బ్యాంకులను సైబర్ నేరగాళ్ళ నుంచి రక్షించుకోవడానికి తమ సాఫ్ట్వేర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలని అంతేకాకుండా సూచించారు. ఏటీఎంలలో డబ్బు నింపే వాహనాలకు రక్షణగా నిర్దేశిత నియమాలకు అనుగుణంగా శిక్షితులైన సిబ్బందిని కాపలాగా పంపాలని ప్రత్యేకంగా సూచించారు.

బ్యాంకుల భద్రత కోసం పోలీసు వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని, అవాంఛిత సంఘటనలు తమ దృష్టికి రాగానే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఎస్ఓటి 1 రమణా రెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్, ఏసీపీ సీసీఆర్బి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కూటమి హామీలన్నీ అబద్ధాలే

- గద్దెనెక్కడం కోసం గడ్డి తిన్నారు
- జగనన్న నేతృత్వంలో దక్షిణాన్ని అభివృద్ధి చేశాం
- ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్న ప్రజలు
- వివాహ వార్షికోత్సవ వేడుకల్లో మీడియాతో మాట్లాడిన వాసుపల్లి
- వాసుపల్లి దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 18** : ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఒక్క సిక్స్ కూడా కొట్టలేక డెక్ అవుట్ అయిందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. వివాహ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన ఆశీలమెట్ట వైసిపి కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ముందుగా వాసుపల్లి గణేష్ కుమార్, ఉషారాణి దంపతులు అల్లిపురం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి స్వహస్తాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక వైసీపీ నేతలు, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ కమిటీ మాజీ చైర్మన్ లు, కళాశాలల సిబ్బంది సారథ్యంలో వివాహ వార్షికోత్సవ కేక్ కటింగ్ చేసి, గజమాలలతో పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా దంపతులను సత్కరించారు. తనపై అభిమానం కురిపించిన శ్రేయోభిలాషులకు కళాశాల సిబ్బందికి వైసిపి నేతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ను కారు చౌకగా అమ్ముతుంటే అడ్డుకోలేని కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి కేంద్ర నిర్ణయాన్ని తిరస్కరిస్తూ అసమ్మతి ప్రకటించారన్నారు. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో చారిత్రాత్మకమైన కట్టడాలు కలిగిన దక్షిణ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. అబద్దాల మాటలతో ప్రచారం చేసి, ఈ వాసుపల్లి గణేష్ కుమార్ అభివృద్ధి పేరుతో దుకాణాలు ఇల్లులు ఖాళీ చేయిస్తారని పేదలకు తప్పుడు ప్రచారం చేసి అధికారం కోసం గడ్డి తిన్న స్థానిక ఎమ్మెల్యే కూడా ఇప్పుడు ప్రజలకు కనబడటం లేదని విమర్శించారు. జగదాంబ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఎంత విశాలమైన రోడ్లు విస్తరించామని, జంక్షన్లో నిర్మించిన క్లాక్ టవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ద విశాఖగా మారిందన్నారు. అలాగే పూర్ణ మార్కెట్ నుండి నేరుగా శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయానికి చేరుకునే విధంగా ఘాట్ ను నిర్మించామన్నారు. 14 కోట్లతో టౌన్ హాల్ నిర్మాణం, వైసీపీ సమక్షంలో నాడు చేపట్టిన కోట్లాది రూపాయలతో మత్స్య సంపద ఎగుమతులకు, దిగుమతులకు వీలుగా విశాఖజెట్టి ఆధునీకరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ప్రజలకు పదేళ్ల పాలనలో ఎప్పుడు వారితోనే ఉంటూ ప్రజా దర్బారుల ద్వారా అనేక సేవలు అందించామన్నారు. ప్రజల సమస్యలు గానీ అభివృద్ధి గానీ పట్టని స్థానిక ఎమ్మెల్యే కనిపించకపోవడంతో నేడు వైసీపీ ప్రభుత్వంలో వాసుపల్లి చేసిన సేవలు ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారని అన్నారు. కాలం చాలా వేగంగా నడుస్తుందని, అలాగే మార్పులు కూడా వస్తాయన్నారు. 2027 జమలి ఎలక్షన్లో మళ్లీ అధికారంలోకి వస్తామని వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికీ ఆప్యాయంగా ఆదుకుంటున్నారంటే జగనన్న అందించిన టైం టు టైం క్యాలెండర్ ద్వారా పథకాలు పేదలకు చేరవేశారన్నారు. జగనన్న సీఎంగా ఉండి ఉంటే అమ్మ ఒడి ఈ సంక్రాంతి పండుగలో 640 కోట్లు ప్రతి సంవత్సరం రూపాయి అవినీతి లేకుండా అందించే వారన్నారు. జగనన్నే సీఎంగా ఉండి ఉంటే ఆటో డ్రైవర్ల కార్మికుల నుండి అన్నదాతల వరకు పథకాలు చేరేవన్నారు. కానీ సూపర్ సిక్స్ పేరుతో అందలం ఎక్కిన కూటమి ఒక్క సిక్స్ కూడా కొట్టలేక చతకల పడిపోయిందని, కనీస అవగాహన లేని పవన్ కళ్యాణ్ కు తెలియకపోగా నా ఎంతో అనుభవం కలిగిన ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడికి హామీలు ఇచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆనాడు తెలియదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మళ్లీ జగనన్న కోసమే ఎదురుచూస్తున్నారు అంటూ వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. వివాహ వేడుకల కార్యక్రమంలో దక్షిణ వైసిపి కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కళాశాలల సిబ్బంది, మహిళా నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని దంపతులిద్దరకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులు

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం పంచాయతీలోని శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, వి ఏ డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయ ప్రసాద్ మాతృమూర్తి గరికపాటి వెంకటరత్నం పోలేపల్లి లో శనివారం మృతి చెందారు. అలాగే వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన మెడకంటి శేషమ్మ మృతి చెందారు. కాగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలేపల్లి పంచాయతీ పరిధిలోని భద్రాద్రి కాలనీలో వెంకటరత్నం, వరంగల్ క్రాస్ రోడ్ మారుతి నగర్ లోని శేషమ్మ మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా



నాయకులు మద్ది మల్లారెడ్డి, భూక్య సురేష్ నాయక్, మండల నాయకులు కళ్లెం శేశిరెడ్డి , కొక్కు రాజు ,షాబాదు కర్ణాకర్ రెడ్డి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హుల నుండి నూతన దరఖాస్తుల స్వీకరణ
- అర్హులు పథకాలకు ఎంపిక కాలేదని ఎవరూ ఆందోళన పడవద్దు
- నూతన పథకాల అమలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 18:**గణతంత్ర దినోత్సవం నుంచి ప్రభుత్వం అమలు చేసే నూతన కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి నాలుగు కార్యక్రమాలను ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలను అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. గ్రామసభల ద్వారా ఈ పథకాలకు ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఈ పథకాలకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభలలో లేదా ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉన్న 1077 కంట్రోల్ రూమ్ నెంబర్ కు ఫోన్ చేసి కూడా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వం అమలు చేసే పథకాలు అందుతాయో లేదో అని ప్రజలకు ఆందోళన అవసరం లేదని, ఈ పథకాలకు ఎక్కడ డెడ్ లైన్ లేదని, ప్రాథమిక జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు ఆందోళన చెందవద్దని, పథకాలకు అర్హత ఉన్నట్లు భావిస్తే వెంటనే దరఖాస్తును సమర్పించాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నూతన అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని, ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రుక్మిణి వసంత్ తన స్టైల్‌ని చూపించారు



# పూజా.. రెడ్ హాట్ ఆల్ఫా ఫీమేల్!



దక్షిణాది నుంచి పూర్తిగా నిష్క్రమించింది పూజా హెగ్డే. ఇక్కడ అవకాశాలు లేని సమయంలో హిందీ పరిశ్రమలో బిజీగా మారింది. తాజాగా రోషన్ ఆండ్రూస్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం %-%దేవా%-% విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో షాహిద్ కపూర్ సరసన పూజా కథానాయికగా నటించింది. ఇంతకుముందు టీజర్ విడుదల చేయగా, అది గ్రిప్పింగ్ డ్రామాతో ఆకట్టుకుంది. ఇప్పుడు మేకర్స్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు. టీజర్, ట్రైలర్ సినిమాపై షాహిద్ కపూర్ పోలీసు పాత్ర ఆకట్టుకుంది అతడి నటన కెరీర్ బెస్ట్ గా ఉంటుందని భరోసా లభించింది.ఇక ఈ చిత్రంలో కథానాయికగా నటించిన పూజా హెగ్డే .. షాహిద్‌తో అద్భుతమైన కెమిస్ట్రీని వర్కవుట్ చేయడం హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఈ గ్రిప్పింగ్ కాప్ డ్రామాలో షాహిద్‌ను ఇంతకు ముందు ఎప్పుడూ చూడని అవతార్‌లో దర్శకుడు ఆవిష్కరించనున్నారు. ఈ కాప్ డ్రామాతో పూజా హెగ్డే చాలా కాలం తర్వాత హిందీ పరిశ్రమకు తిరిగి వస్తోంది. %-%దేవా%-% విజయంపై సర్వత్రా ఉత్కంఠగా వేచి చూస్తోంది. దేవా మేకర్స్ ఇప్పటికే విడుదల తేదీని ఖరారు చేశారు. దేవా 31 జనవరి 2025న థియేటర్లలోకి రానుంది.

తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో పూజా ఎరుపు రంగు డేవిడ్ కోమా మినీ డ్రెస్‌లో కనిపించింది. సన్నని హాల్టర్-నెక్ పట్టీలు, ఆఫ్ షోల్డర్ , లాంగ్ స్లీవ్‌లు , కఫ్ జిప్‌లు అందాన్ని పెంచాయి. పూజా సింపుల్ గా అనవసర హంగామా లేకుండా కొన్ని ఆభరణాలను ధరించింది. తాజా ఈవెంట్లో పూజా హెగ్డే మాట్లాడుతూ-%--%మీరు ఆల్ఫా మగవాడిని చూశారు.. ఇప్పుడు ఆల్ఫా ఫిమేల్ రాక కోసం సమయం ఆసన్నమైంది%--% అని వ్యాఖ్యానించారు.

# సాయిపల్లవి బాలీవుడ్‌లో సెటిలైనట్టే



సౌతిండియాలో అగ్ర కథానాయికగా పేరు తెచ్చుకుంది సాయిపల్లవి. తనదైన నటప్రతిభ, డ్యాన్సింగ్ స్కిల్స్ తో భారీ ఫాలోయింగ్ ని ఆస్వాధిస్తున్న సాయిపల్లవి స్టార్ డమ్ పరంగా చాలా ఎత్తుకు ఎదిగింది. త్వరలోనే ఈ బ్యూటీ భారీ చిత్రంతో హిందీ పరిశ్రమకు పరిచయం అవుతోంది. ఈ సినిమా తర్వాత కూడా సాయిపల్లవి హిందీలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తదుపరి బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన సాయిపల్లవి నటిస్తోంది. తాజాగా హిందుస్థాన్ టైమ్స్ ఇంటర్వ్యూలో జునైద్ తన కెరీర్ గురించి మాట్లాడుతూ సాయిపల్లవిత సినిమాని కన్ఫామ్ చేసారు. 2024లో.. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించిన 'లవ్యాపా' చిత్రాన్ని పూర్తి చేశానని జునైద్ పేర్కొన్నాడు. ఇందులో ఖుషి కపూర్ కథానాయిక. ఫిబ్రవరిలో విడుదల కానుంది.తన తండ్రి అమీర్ ఖాన్ నిర్మించిన మరో చిత్రం 2025లో విడుదల కానుందని, ఇందులో సాయిపల్లవి కథానాయికగా నటిస్తోందని కూడా తెలిపాడు. రెండు ప్రాజెక్ట్‌లపైనా అతడు ఉత్సాహాన్ని వ్యక్తం చేసాడు. తదుపరి వరుస చిత్రాల్లో అవకాశాలొస్తున్నాయని కూడా జునైద్ అన్నాడు. థియేటర్- రంగస్థల ప్రదర్శనలపై అభిరుచి తరగనిది అని జునైద్ వెల్లడించాడు. తాను తన తండ్రి అమీర్ ఖాన్ తరహాలోనే 'థియేటర్ పర్సనాలిటీ' అని తెలిపాడు. థియేటర్ గొప్ప ప్రాక్టీస్ స్పేస్ అని కూడా అన్నాడు. తన తండ్రి అమీర్ ఖాన్ 80వ దశకంలో రంగస్థల ప్రదర్శనలు ఇచ్చా రని కూడా తెలిపాడు. తన తండ్రితో తనను పోల్చడం వల్ల ఒత్తిడి పెరుగుతుందన్నాడు. బౌతిక రూపురేఖల పరంగా తన తండ్రి అమీర్ ఖాన్ కి, తనకు చాలా వేరియేషన్స్ ఉన్నాయని కూడా జునైద్ వ్యాఖ్యానించారు.



## అదితి బుధతోకి ఫ్యాషన్ ఎంపికలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి